ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
జిల్లా వార్తలు 5
శుక్రవారం 8 ఆగస్టు 2025

శ్రీరస్తు.. సౌభాగ్యమస్తు..!

» నేడు వరలక్ష్మీ వ్రతం 6

» ఆలయాల్లో, వివిధ ప్రాంతాల్లో సామూహిక వ్రతాలు



కాలువపై యమదారులు..!



హోళగుంద సమీపంలో ఎల్లెల్సీ కాలువ 183 కిలోమీటరు వద్ద పుట్‌వే బ్రిడ్జి దుస్థితి

కౌతాళం మండలం ఓబులాపురం సమీపంలో తుంగభద్ర దిగువ కాలువ (టీబీపీ ఎల్లెల్సీ) కాలువపై ఏర్పాటు చేసిన ఐరన్ పుట్‌వే బ్రిడ్జి రేకులు శిథిలమై చిల్లులు పడ్డాయి. వంతెనపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ విద్యార్థి ఆ రంధ్రాల్లో నుంచి కాలువలో పడిపోయాడు. ఆ క్షణంలో కాలువ గట్టుపై ఉన్న రైతులు బాలుడిని కాపాడారు. ఆ సమయంలో రైతులు లేకపోయి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. పలు ప్రాంతాల్లో రైతులు, నిర్వహణ సిబ్బంది కాలువ దాటేందుకు పాదాచార ఇనుప వంతెన (ఐరన్ పుట్‌వే బ్రిడ్జిలు) ఏర్పాటు చేశారు. పలు చోట్ల శిథిలావస్థకు చేరాయి. ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. తక్షణమే మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

- ఎల్లెల్సీ కాలువ దాటి పొలాలకు వెళ్లేందుకు పుట్‌వే బ్రిడ్జిలు
- శిథిలావస్థకు చేరిన పాదాచార వంతెనలు
- తాజాగా రంధ్రాల నుంచి కాల్వలో జారిపడ్డ విద్యార్థి
- రైతుల అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం
- పలు ప్రాంతాల్లో ప్రమాదకరంగా మారిన వైనం

కర్నూలు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) హాలహర్వి, హోళగుంద, ఆదోని, కౌతాళం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లో ప్రవహిస్తోంది. ఖరీఫ్, రబీలో 1.51 లక్షల ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉంది. తుంగభద్ర జలాశయం నుంచి 24 టీఎంసీలు నీటివాటా ఉంది. 0/0 నుంచి 250.48 కిలోమీటర్ల వరకు తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు పర్యవేక్షణలో ఉంది. 135కి.మీల నుంచి 250.48కి.మీల వరకు హాలహర్వి, హోళగుంద, ఆదోని మండలాల్లో 115 కి.మీలు కాలువ ప్రవహిస్తోంది. కాలువకు రెండు వైపులా గ్రామాలున్నాయి. ఎడమ వైపున ఆయకట్టు పొలాలు ఉన్నాయి. వివిధ గ్రామాల వద్ద ప్రజల రాకపోకలకు శాశ్వత వంతెనలు నిర్మించారు. ఆ వంతెనల నుంచి పొలాలకు వెళ్లాలంటే కిలో మీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి. అదే క్రమంలో జలచౌర్యం అరికట్టేందుకు కాలువ నిర్వహణ సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో రైతుల విన్నపం మేరకు పలు ప్రాంతాల్లో ఐరన్ పుట్‌వే బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. ఇవి రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. అయితే నిర్వహణ లోపం, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోవడం వల్ల ఇనుప రేకులు శిథిలమై భారీ రంధ్రాలు పడి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.



మరమ్మతులపై దృష్టి సారించాలి

టీబీపీ బోర్డు ఇంజనీర్లతో పాటుగా 250.48 కిలో మీటర్లు దిగువన కౌతాళం, ఆదోని, పెద్దకడుబూరు మండలాల్లో కూడా జిల్లాకు చెందిన ఎల్లెల్సీ అధికారులు పుట్‌వే బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. హోళగుంద సమీపంలో 183 కిలోమీటరు వద్ద టీబీపీ బోర్డు అధికారులు ఏర్పాటు చేసిన ఐరన్ పుట్‌వే బ్రిడ్జిలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఇనుప రేకులు (ఐరన్ షీట్) శిథిలమై వంతెన దాటుతున్న రైతుల కాళ్లు కోసుకుపోయి ఆస్పత్రుల పాలయ్యారు. ఇలా ఆరుకు పైగా శిథిలమైన పుట్‌వే బ్రిడ్జిలు ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. హోళగుంద మండలంలో ఒక్కటే కాదు.. హాలహర్వి, ఆదోని మండలాల్లో కూడా ఇలాంటి శిథిలమైన వంతెనల వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పుట్‌వే బ్రిడ్జిలు ఒక్కటే కాదు.. పలు గ్రామాల వద్ద కాలువ నిర్మాణం సమయం 1955లో నిర్మించిన శాశ్వత వంతెనలు కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. రక్షణ గోడలు లేక ప్రమాదాలకు నిలయంగా మారాయి. కాలువలపై యమపాశాలుగా మారిన ఐరన్ పుట్‌వే బ్రిడ్జిలు, శాశ్వత వంతెనలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అయితే ఐరన్ పుట్‌వే బ్రిడ్జిలు రైతుల కోసం కాదని, కాలువ నిర్వహణ సిబ్బంది కోసం ఏర్పాటు చేశామని, రైతులు వాటిని ఉపయోగించుకోరాదని ఎల్లెల్సీ ముఖ్య ఇంజనీరు ఒకరు పేర్కొనడం కొసమెరుపు.



ఆదోని మండలం బస్సాపురం
ఎస్ఎస్ ట్యాంక్ సమీపంలో ఎల్లెల్సీ కాలువపై పుట్‌వే బ్రిడ్జి



హలహర్వి సమీపంలో టీబీపీ బోర్డు ఏర్పాటు చేసిన పుట్‌వేర్ బ్రిడ్జి

మరమ్మతులు చేయిస్తాం

కర్నూలు జిల్లాలో 135 నుంచి 250.48 కిలోమీటర్ల వరకు 115 కి.మీలు టీబీపీ ఎల్లెల్సీ కాలువ తుంగభద్ర బోర్డు పర్యవేక్షణలో ఉంది. వివిధ గ్రామాల రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా పుట్‌వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని విన్నంచడంతో పలు గ్రామాల ఆయకట్టు పొలాలు, యూటీలు వద్ద వీటిని ఏర్పాటు చేశాం. పలు చోట్ల శిథిలావస్థకు చేరడంతో గుర్తించి మరమ్మతులు చేయడమే కాకుండా కొత్తవి కూడా ఏర్పాటుచేశాం. ఎక్కడైనా శిథిలమై రైతులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నాయని తమ దృష్టికి తెస్తే తక్షణమే మరమ్మతులు చేస్తాం. సబ్‌డివిజన్ ఇంజనీర్ల ద్వారా ఇలాంటివి గుర్తించి మరమ్మతులు చేయిస్తాం.

● నారాయణ నాయక్, ఎస్ఈ, టీబీపీ బోర్డు, హోస్పెట్

బ్యాంకులు ఫుల్

● 'అన్నదాత సుఖీభవ' నిధుల కోసం రైతుల పరుగులు



ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ సమ్మాన్' ద్వారా ప్రస్తుత ఖరీఫ్‌లో మొదటి విడతగా రూ.7వేల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ చేసింది. ఈ క్రమంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి ఎరువులు, క్రిమిసంహారక మందులు, కూలీల ఖర్చులు తదితర అవసరాల కోసం డబ్బును డ్రా చేసుకునేందుకు బ్యాంకులకు రైతులు పరుగులు పెడుతున్నారు. రైతులతో బ్యాంకులు రద్దీగా కనిపిస్తున్నాయి. కర్నూలు నగరంలోని ఎస్‌బీఐతో పాటు యూనియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, సిటీ బ్యాంకు తదితర అన్ని బ్యాంకుల్లోనూ రైతులు తప్ప వేరే ఖాతాదారులు కనిపించలేదు. గ్రామాల్లోని బ్యాంకుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మరో వారం పది రోజులు రైతులకు డబ్బులు అందించే పనుల్లోనే ఉంటామని కృష్ణానగర్ సహకార బ్యాంకు మేనేజర్ రమాదేవి తెలిపారు.

● కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి)

బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయండి

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం పీ-4 అంశంపై జిల్లా కలెక్టర్ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పీ-4 కింద పెండింగ్‌లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను రెండు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు ఉన్న అవసరాల సర్వేపై సమీక్ష నిర్వహించారు. 74 వేల కుటుంబాల సర్వే పూర్తయిందని, ఇంకా 41వేల కుటుంబాల సర్వే పెండింగ్‌లో ఉందన్నారు. మిగతా మండలాల్లో 80 శాతం సర్వే పూర్తి చేస్తే ఆదోని అర్బన్, ఆదోని రూరల్, కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆస్పరి, ఆలూరు, కౌతాళం మండలాల్లో 50 శాతం కంటే తక్కువ సర్వే జరిగిందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్‌నాయక్, జడ్పీసీఈవో నాసరరెడ్డి, సీపీవో హిమ ప్రభాకర్‌రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఒక అద్భుతమైన కళ

- కలెక్టర్ రంజిత్ బాషా
- టెక్స్‌టైల్ పార్కుతో చేనేతలకు పూర్వవైభవం
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



సభలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ఎమ్మిగనూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చేనేత ఒక అద్భుతమైన కళ అని కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎల్‌డీఎం రామచంద్రరావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, ఏడీహెచ్ నాగరాజ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కళాకారులు తరతరాలుగా ఎంతో అద్భుతమైన డిజైన్లలో వస్త్రాలు అందిస్తున్నారన్నారు. దీని వెనుక ఎంతో కష్టం ఉందని, అయినప్పటికీ వారు నేటికీ ఈ వృత్తిలో కొనసాగటం అభినందనీయమన్నారు. ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 2457 చేనేతకుంటుంబాలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు అందిస్తారన్నారు. జిల్లాలో ఉన్న 3611 మంది చేనేత కార్మికులకు ప్రతినెల రూ.4వేలు పెన్షన్ ఇస్తామని, ఇందుకోసం ప్రతినెల రూ. 1.44కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.



హాజరైన చేనేతకార్మికులు, పట్టణ వాసులు



చంద్రబాబు, లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, చేనేత నాయకులు

ఎమ్మిగనూరును దేశచరిత్రలోనే..

ఎమ్మిగనూరును దేశచరిత్రలో చేనేతపురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అని ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి అన్నారు.. చేనేతకార్మికుల మగ్గాలను, కార్మికులను ఒక చోట చేర్చి సొసైటీ ద్వారా చేనేతల అభివృద్ధికి మాచాని సోమప్ప కృషి చేశారన్నారు. బనవాసిలో 77 ఎకరాలు భూమిని టెక్స్‌టైల్స్ పార్కు కోసం కేటాయించిందని, దీంట్లో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాలకోసం కేటాయించారన్నారు. టెక్స్‌టైల్ పార్కుతో చేనేతలకు పూర్వ వైభవం వస్తుందన్నారు.

ఘన సన్మానం

సీనియర్ చేనేత కార్మికురాలు లక్ష్మమ్మతోపాటు పలువురిని ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జిల్లాలో చేనేతలకు మంజూరైన ముద్రా రుణాల రూ.83.50లక్షల చెక్కును అందజేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఆత్మహత్య చేసుకున్న ఇరువురు చేనేతకార్మికుల కుటుంబాలకు చెరో రూ.50వేల ప్రకారం చెక్కులు అందజేశారు. స్థానికంగా ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. అంతకు ముందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్‌లో మాచాని సోమప్పకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి కుర్ని కమ్యూనిటీ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైడబ్ల్యూసీఎస్ కార్యదర్శి అప్పాజీ, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, చేనేత నాయకులు మాచాని మహేష్, మాచాని శివశంకర్, బుగిడె నాగరాజు, వెకంటేశప్పరాజు, మిన్నప్ప, లక్ష్మన్న, బండా నరసప్ప, దేవేంద్ర, బిజ్జే నాగరాజు, కౌన్సిలర్ స్వాతి, సరోజ, రామాసుగౌడ్, నాయకులు వైపీఎం కొండయ్య చౌదరి, ముల్ల కలీముల్లా, రంగస్వామిగౌడ్, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యక్షేత్రం.. శ్రీమఠం 6

నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. గురువారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఒక ప్రకటన ద్వారా నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందించనుందని వివరించారు. చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న ఐదు శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించడంతో పాటు, కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5కోట్లు చొప్పున విడుదల చేయనుందని పేర్కొన్నారు.

చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి

● చేనేత కుల సంఘాల సమాఖ్య నాయకులు



మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): చేనేతకార్మికుల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని చేనేత కుల సంఘాల సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కర్నూలు కలెక్టర్ ఎదుట ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి చేనేత కుల సంఘాల సమాఖ్య నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. న్యాయవాది దాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను 200యూనిట్ల నుంచి 500 యూనిట్లకు పెంచి ఇవ్వాలని కోరారు. చేనేత కుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, లక్ష్మీనారాయణ, చింత శ్రీనివాసులు, కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.



డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా
- ఎస్పీ విక్రాంత్ పాటిల్
- 'నేను ట్రాఫిక్ మిత్ర' కార్యక్రమం ప్రారంభం

కర్నూలు క్రైం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):నగరంలో వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. గురువారం కర్నూలు ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక కొండారెడ్డిబురుజు సమీపంలో 'నేను ట్రాఫిక్ మిత్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. 'నేను ట్రాఫిక్ మిత్ర' వాల్‌పోస్టర్‌ను, డ్రోన్ కెమెరాను, సీసీ కెమెరాలను ప్రారంభించి దాతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలను, ఆటో డ్రైవర్లను పోలీసు సేవల్లో భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే ఫొటోలు, వీడియోలు తీసి కర్నూలు పోలీస్ వాట్సాప్ గవర్నెన్స్ సెల్ : 7777877722కు పంపించాలన్నారు. ఈ ఫొటోలు, వీడియోలను ట్రాఫిక్ పోలీసులు నిర్ధారణ చేసి కౌన్సెలింగ్ ఇవ్వడం, జరిమానాలు విధిస్తారన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. త్వరలో రవాణాశాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్ వంటి స్టేట్ హోల్డర్స్‌తో సమావేశం నిర్వహిస్తామన్నారు.



బస్సులు, భారీ వాహనాలు కర్నూలు టౌన్‌లోకి రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు ఒక డ్రోన్ కెమెరాను కూడా మంజూరు చేశామన్నారు. ఆటో డ్రైవర్లకు ఎస్పీ యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ(అడ్మిన్) హుశేన్‌పీరా, ఏఆర్ అడిషినల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు బాబు ప్రసాద్, సీఐ మన్సూరుద్దీన్, నాగరాజరావు, శేషయ్య, ఆర్టీవోలు భరత్ చవాన్, ఎంవీఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, స్కూల్ బస్సుల, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

దివ్యక్షేత్రం.. శ్రీమఠం



కష్టాలు, బాధలు జీవితంలో ఓ భాగమయ్యాయి. అవన్నీ దూరం కావాలంటే ఆధ్యాత్మిక స్వావలంబన అవసరం. పవిత్ర తుంగా తీరంలో ప్రశాంత వాతావరణంలో ఉన్న శ్రీమఠంలో ఆధ్యాత్మిక స్వావలంబన, మానసిక ప్రశాంతత దొరుకుతుంది. ఇక్కడ రాఘవేంద్రస్వామి మూల బృందావనం రూపంలో భక్తులకు దర్శనమిస్తూ కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి ఆశీస్సుల కోసం తరలివస్తున్నారు. మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు లోక కల్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మూలరాములకు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు. స్వామివారి 354వ సప్తరాత్రోత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి 14 వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ మేరకు శ్రీమఠం అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు.

- మంత్రాలయం, (ఆంధ్రజ్యోతి)

- ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం
- నేటి నుంచి 354వ సప్తరాత్రోత్సవాలు ప్రారంభం
- 12న రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం
- ఉత్సవాలకు ముస్తాబు



మూలరాములను భక్తులకు చూపుతున్న పీఠాధిపతి


14వ తేదీ వరకు సప్తరాత్రోత్సవాలు

మంత్రాలయం రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాలు(సప్తరాత్రోత్సవాలు) ఆగస్టు 8వ తేదీ నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఏడురోజుల పాటు జరిగే ఉత్సవాలు మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి. 8న ధ్వజారోహణం, 9న రజిత మంటపోత్సవం, తెప్పోత్సవం, 10న పూర్వారాధన, 11న మధ్యారాధన, 12న ఉత్తర ఆరాధన వేడుకలు వైభవంగా జరుగుతాయి. 13న సుజ్ఞానేంద్ర తీర్థుల ఆరాధన, 14న సర్వసమర్పణోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో ఏడురోజుల పాటు యోగీంద్ర కళామండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఏడాది వారణాసికి చెందిన జయరాంశుక్లా, తమిళనాడులోని శ్రీరంగం పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త విట్టల్‌కు రాఘవేంద్రస్వామి ప్రశస్తి అవార్డులు అందజేయనున్నారు. ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని మఠం అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఉత్సవాల భద్రత నేపథ్యంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎం.ఎన్.భార్గవి, సీఐ రామాంజులు, ఎస్ శివాంజల్ ఆధ్వర్యంలో 350 మంది పోలీసులను తరలించారు.

1671లో బృందావన ప్రవేశం

క్రీ.శ.1671 శ్రావణ బహుళ విదియ గురువారం సూర్యోదయానికి ముందు మూల రాముడిని మనసారా పూజించి ముందుగా ఏర్పాటు చేసుకున్న సమాధి(బృందావనం)లోకి సజీవంగా వెళ్లారు. ఈ రోజును పురస్కరించుకొని మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ఆగస్టు నెలలో ఏడు రోజులు పాటు వైభవంగా నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా మంత్రాలయం మఠం ప్రధాన కేంద్రంగా దాదాపు 1500లకు పైగా బృందావనాలు వెలిశాయి. భారతదేశంలో దాదాపు 24రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా బృందావనాలు వెలిసి అనునిత్యం పూజలు జరుగుతున్నాయి. విదేశాలైన సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, అమెరికా దేశాల్లో సైతం బృందావనాలు వెలిసి నిత్య పూజలు అందుకుంటున్నాయి.

రూ.3కోట్ల విరాళంతో నిర్మించిన పుష్కరిణి



1623లో సన్యాసం స్వీకరణ

వెంకటనాథుడికి రాత్రి శ్రీరామచంద్ర ప్రభువులు కలలో దర్శనమిచ్చి సన్యాసం తీసుకోమని ఆజ్ఞాపించారు. ఇందుకు అంగీకరించిన వెంకటనాథుడు ఒక రోజు రాత్రి భార్య పిల్లలను వదిలి తంజావూర్ రాజు రఘునాథుడి ఆధ్వర్యంలో 1623సంవత్సరం పాల్గున శుద్ధ విదియనాడు మధ్వాపీఠ సంప్రదాయాన్ని అనుసరించి ప్రత్యేక సన్యాసం స్వీకరించారు. ఈ సన్యాసం తీసుకున్న రోజు నుంచి శ్రీరాఘవేంద్రతీర్థులుగా నామకరణం పొందారు. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి పట్టాభిషేకం మహోత్సవం మంత్రాలయంలో ప్రతి ఏటా వైభవంగా జరుగుతుంది. స్వామివారి మహిమలు చూసి ఆదోని నవాబ్ సుద్దిమసూద్‌ఖాన్ ముగ్ధుడయ్యారు. రాఘవేంద్రస్వామి కోరిక మేరకు తన ఆధీనంలో ఉన్న తుంగభద్ర నదితీరాన మంచాల గ్రామాన్ని ఇచ్చి సత్కరించారు.

రాఘవేంద్ర స్వామి జీవితచరిత్ర

విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల పాలనలో తమిళనాడులోని భువనగిరిలో తిమ్మనబట్టు, గోపమ్మ అనే దంపతులకు క్రీ.శ.1595 సంవత్సరంలో మన్మథనామ సంవత్సరం పాల్గున శుద్ధ సప్తమి గురువారం రాఘవేంద్రుడు జన్మించారు. ఈయనకు తొలుత వెంకటనాథుడని తల్లిదండ్రులు నామకరణం చేశారు. ఐదేళ్ల వయస్సులో విద్యాభ్యాసం ప్రారంభించి నాలుగు వేద అధ్యాయాలను చదివి సాటిలేని పాండిత్యాన్ని సంపాదించారు. ఇదే క్రమంలో పరిమళ వాఖ్యానంలో గెలుపొంది పరిమళాచార్యులుగా, 18రోజులుగా జరిగిన గ్రంధ పరిశోధనలో ద్రావిడ సన్యాసిని ఓడించి మహాభాష్యా పండితాచార్యులుగా, ద్వైత్వ సిద్ధాంతాలపై గెలుపొంది బట్టాచార్యులుగా బిరుదులు సంపాదించారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. గర్భిణులు, బాలింతలు, వికలాంగులు, వృద్ధులకు శీఘ్రదర్శన ఏర్పాట్లు చేశాం. పుష్కరిణి, బృందావనం గార్డెన్, కర్ణాటక బ్యాంక్‌ల వద్ద ఉచితంగా క్లాక్ రూం, లాకర్‌లు ఏర్పాటు చేసి భక్తులు బసచేసే సౌకర్యం కల్పించాం. ఉచిత వైద్యం, అంబులెన్స్, తాగునీరు, పరిమళ ప్రసాదం, క్యూలైన్లు, సర్వం సిద్ధం చేశాం. ఈఏడాది ప్రత్యేకంగా రూ.20లక్షల ఖర్చుతో క్యూలైన్లు, ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేశాం.



- సుబుదేంద్ర తీర్థులు, పీఠాధిపతి, శ్రీమఠం



మ్యూజియంలో ఏర్పాటు చేసిన పురాతన గ్రంథాలు



శ్రీరాముని దగ్గర రాఘవేంద్ర స్వామి పాల రాతి విగ్రహం

ఉరుకుందకు పోటెత్తిన భక్తులు



ఎల్లెల్సీలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

కౌతాళం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ క్షేత్రం రద్దీగా కనిపించింది. అర్చకులు స్వామి వారి మూలవిరాట్‌ను వెండి అలంకరణ చేపట్టి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తుల సంఖ్య అంతకంతకు పెరిగిపోవడంతో క్యూలైన్లు నిండిపోయాయి. దీంతో గంటల తరబడి దర్శనానికి సమయం పట్టింది. ఇదిలా ఉండగా శ్రావణ శుక్రవారం రోజున మహిళల కోసం ఉచితంగా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో విజయరాజు తెలిపారు. ఆలయంలో తూర్పు రాజగోపురం దగ్గర ఉదయం 9 గంటలకు వర మహాలక్ష్మీ వ్రతం నిర్వహిస్తామని తెలిపారు. ఆలయం తరపున మహిళలకు వాయనం ఇస్తామని తెలిపారు.

'సుంకేసుల'ను పరిశీలించిన నిపుణులు

- గేట్లు తనిఖీ..
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక

కర్నూలు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర నదిపై నిర్మించిన సుంకేసుల బ్యారేజీని సాగునీటి ప్రాజెక్టుల గేట్ల నిపుణులు, ప్రభుత్వ అసిస్టెంట్ అడ్వైజర్ (గేట్స్) కృష్ణారావు, సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ (సీడీవో)ఈఈ విజయసారధి, ఏఈఈలు పి.మల్లేశ్వరి, ప్రదీప్ బృందం గురువారం పరిశీలించారు. జిల్లా ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, కేసీ కెనాల్ సబ్ డివిజన్ డీఈఈ, హంద్రీనీవా ప్రాజెక్టు డివిజన్-1 ఈఈ ప్రసాద్‌రావు ఆ బృందం వెంట ఉన్నారు. సుంకేసుల బ్యారేజీ మొత్తం గేట్లు, కేసీ కాల్వ గేట్లు నిపుణులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. పలు గేట్ల లీకేజీలు గుర్తించారు. తుంగభద్ర-పెన్నా నదులను అనుసంధానం చేస్తూ 1863లో అప్పటి బ్రిటీష్ పాలకులు జలరవాణా కోసం తుంగభద్ర నదిపై బ్యారేజీ, కేసీ కాలువ తవ్వారు. 1933లో పూర్తిగా సాగునీటి కాలువగా మార్చారు. ఈ డ్యాం సామర్థ్యం 1.20 టీఎంసీలు, కేసీ కాలువకు 31.90 టీఎంసీలు నికర జలాలు కేటాయించారు. ఈ బ్యారేజీ నుంచి కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలో 2.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. 1993-94 మధ్య బ్యారేజీ ఆధునికీకరణకు అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబు నిధులు ఇచ్చి పనుల్లో వేగం పెంచారు. 2004 నాటికి బ్యారేజీ పునఃనిర్మాణం పూర్తయింది. ఆ తర్వాత వచ్చిన సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జాతికి అంకితం చేశారు. 25 సంవత్సరాలైంది.. 2009 నాటి వరదలకు బ్యారేజీ భారీగా దెబ్బతింది. అప్పటి ప్రభుత్వం శాశ్వత మరమ్మతులపై దృష్టి సారించలేదు. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వం నీరు-చెట్టు పథకం నిధులతో గేట్లు మరమ్మతులు చేశారు. అయినా నిర్వహణ సమస్యలు వెంటాడుతున్నాయి. ఇదిలా ఉండగా నిపుణుల కమిటీ త్వరలో సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.



డ్యాం గేట్ల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న నిపుణుల బృందం

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



సదస్సులో మాట్లాడుతున్న మహబూబ్ బాషా

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహబూబ్ బాషా

డోన్ రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎస్.మహబూబ్ బాషా ఆకాంక్షించారు. గురువారం డోన్ పట్టణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు యువ పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ప్రసాద్ గౌడు, డోన్ పరిశ్రమల శాఖ అధికారి శివప్రసాద్, పారిశ్రామికవేత్తలు మల్లయ్య, సురేష్, పాల్గొన్నారు.

నేడు శ్రీశైలంలో...

కర్నూలు కల్చరల్ (శ్రీశైలం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలక్షేత్రంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రావతీ కల్యాణమండపంలో వరలక్ష్మీవ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రిని అందజేస్తామన్నారు. ఈ వ్రతాన్ని జరిపించుకునే మహిళలకు అమ్మవారి శేషవస్త్రాలుగా చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, లడ్డుప్రసాదం, పుస్తకప్రసాదంగా శ్రీశైలప్రభ, వృక్షప్రసాదంగా తులసి, ఉసిరి మొదలైన దేవతా మొక్కలను ఇస్తామన్నారు. వ్రతం అనంతరం ముత్తైదువులందరికీ స్వామి అమ్మవార్ల కైలాస కంకణాలు కూడా అందజేస్తూ, స్వామివారి అమ్మవార్ల దర్శనంతో పాటు అన్నపూర్ణ భవనంలో భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు.



శ్రీరస్తు.. సౌభాగ్యమస్తు..!

నేడు వరలక్ష్మీ వ్రతం ● ఆలయాల్లో, వివిధ ప్రాంతాల్లో సామూహిక వ్రతాలు



కర్నూలు కల్చరల్/ నంద్యాల కల్చరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే వేడుక 'వరలక్ష్మీ వ్రతం'. ఈ వేడుకను శుక్రవారం జిల్లాలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. ధార్మిక వాతావరణాన్ని ప్రతిబింబించే పవిత్ర శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ దేవాలయాలు, ధార్మిక క్షేత్రాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించనున్నారు. శ్రవణా నక్షత్రం వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం కావడంతో శుక్రవారం జిల్లాలోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సకల శుభాలకు ఆలవాలం

సంపదల తల్లిని అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా పూజించి, ఆమె కరుణాకటాక్షాల కోసం మహిళలు వ్రతాలు ఆచరిస్తారు. వరలక్ష్మీ వ్రతంలో అమ్మవారిని తామరపూలు, మొగలిచెండు, బిల్వము, చేమంతులు, మల్లెలు, గులాబీ పూలతో అర్చన చేస్తారు. మొగలి చెండ్లు, తామరపూలు అత్యంత ప్రాశస్త్యంగా భావిస్తారు. మహాదేవికి కుడుములు నైవేద్యంగా సమర్పించి, పసుపు, కుంకుమ, తాంబూలాదులతో ముత్తయిదువులకు వాయినంగా ఇస్తారు.



పూలు, పూజ సామగ్రి కొనుగోలులో నగర ప్రజలు

వరలక్ష్మీ వ్రత విశిష్టత

వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరిస్తారు. వ్రత పురాణం, వ్రత విశిష్టతలను పురోహితుల ద్వారా ఆలకిస్తారు. పురాణాల ప్రకారం పూర్వం కాశీ క్షేత్ర గంగానదీ సమీపంలో కుండినం అనే గ్రామంలో బ్రాహ్మణ స్త్రీ చారుమతిదేవి మహాలక్ష్మీదేవికి అత్యంత భక్తురాలు. అత్తమామలను తల్లిదండ్రులతో సమానంగా భావిస్తూ, భర్తకు సేవలు చేస్తూ సంప్రదాయ గృహిణిగా పేరు పొందుతుంది. దీంతో వరలక్ష్మీ తన భక్తురాలైన చారుమతిదేవికి కలలో కనిపించి, వరలక్ష్మీ వ్రతం ఆచరించాలని సూచిస్తుంది. దీంతో ఆమె అత్తమామలు, భర్త అనుమతితో శ్రావణ మాసంలోని రెండో శుక్రవారం ఈ వ్రతం ఆచరిస్తుంది. ఆమె మొదటి ప్రదక్షిణ చేయగానే కాళ్లకు గజ్జెలు, రెండో ప్రదక్షిణ చేయగానే నవ రత్న కచిత బంగారు ఆభరణాలు, మూడో ప్రదక్షిణ అనంతరం వస్తు,వాహనాలు వంటి సకల ఐశ్వర్యాలు కలుగుతాయి. చారుమతిదేవికి కలిగిన ఈ సౌభాగ్యాన్ని ముత్తయిదువులు కూడా ఆచరిస్తూ లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకుంటున్నారు.





కిటకిటలాడిన మార్కెట్లు

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం నగరంలోని మార్కెట్ ప్రాంతం కళకళలాడింది. మహిళలు వ్రతాల అనంతరం వాయన, పూజ సామగ్రి కొనుగోళ్ల సందడి బాగా కనిపించింది. మరోవైపు పూజల్లో వినియోగించే మామిడి ఆకులు, అరటి బోదెలు, వివిధ రకాల పూజాద్రవ్యాలకు పాతబజార్, ఎన్ఆర్ పేట, సి.క్యాంపు రైతు బజార్ల వద్ద కొనుగోళ్ల సందడి కనిపించింది. ఇక పూజల్లో విశేషంగా ఉపయోగించే పూల ధరలు ఆకాశాన్ని తాకాయి. అన్ని వర్గాల వారు పూల కొనుగోళ్లకు రావడంతోపాటూ తక్కువ దిగుమతి ఉండటంతో మార్కెట్లో ఒక్కరోజునే పూల ధరలను వ్యాపారులు పెంచేశారు.



ఆదోని మార్కెట్ యార్డ్‌లో ప్లాట్ ఫాంపై మడుగును తలపిస్తున్న వర్షపు నీరు (ఫైల్)

ఆధునికీకరణ కాగితాల్లోనే..

వ్యయ ప్రయాసలు ఓర్చి పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డ్‌కు విక్రయానికి అన్నదాతలు తీసుకొస్తే అక్కడే కనీస సౌకర్యాలు కూడా వారికి నోచుకోవడం లేదు. పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల ద్వారా మార్కెట్ కమిటీకి ఏటా రూ.17కోట్లు పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుంది. వర్షం వస్తే రైతుల పంట ఉత్పత్తులన్నీ ఆ వర్షపు నీటిలో ప్లాట్ ఫాంపైకి అడుగు లోతు నీరు చేరి వర్షపు నీటిలో కొట్టుకుపోతున్నాయి. వర్షం వచ్చిన ప్రతీసారి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్లాట్‌ఫాంలా ఎత్తు పెంపు, షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఆదేశించారు. అదే తడువుగా ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూ.21 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఏడాది గడిచినా కాగితాలకే పరిమితమయ్యాయి

- మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు కరువు
- వర్షం వస్తే పంట ఉత్పత్తులు తడవాల్సిందే
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- రూ.కోట్లలో ఆదాయం.. రైతులకు సేవలు శూన్యం

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆదోని మార్కెట్ ఆధునికీకరణ పనుల కోసం రూ. 12 కోట్లు ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. ఏడాది గడుస్తున్నా ఆధునికీకరణ అనేది కాగితాలకే పరిమితమైంది. మార్కెట్ కమిటీలకు రూ.కోట్ల ఆదాయం ఉన్నా రైతులకు కల్పిస్తున్న సేవలు మాత్రం శూన్యమే. మళ్లీ వర్షాలకు కురుస్తున్నాయి. ఇంకో నెలలో ఖరీఫ్ పంట ఉత్పత్తులు విక్రయానికి సీజన్ కూడా ఆరంభం అవుతుంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్లాట్‌ఫాంలన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. బోరు బావులు కింద సాగైనా వేరుశనగ దిగుబడులు రైతులు విక్రయానికి తీసుకొస్తున్నారు. ప్లాట్‌ఫాంపై చేరిన వర్షపు మడుగును చూసి రైతులు తమ పంట ఉత్పత్తులను ఎక్కడ దించాలో తెలియని పరిస్థితి. రాష్ట్రంలోనే ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు నిత్యం వేల మంది రైతులతో కళకళలాడుతుంది.



టీఎంసీ పత్తి ప్లాట్‌ఫాంపై చేరిన వర్షపు నీరు(ఫైల్)

పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల ద్వారా..

పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల ద్వారా మార్కెట్ కమిటీకి ఏటా రూ.17 కోట్లు పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుంది. ఇంత ఆదాయం ఉన్నా రైతులకు మాత్రం సౌకర్యాలు కల్పించడంలో మార్కెటింగ్ శాఖ విఫలం చెందింది. వర్షం వస్తే మార్కెట్ కమిటీకి విక్రయానికి తెచ్చిన పంట ఉత్పత్తులన్నీ ఆ వర్షపు నీటిలో తడవాల్సిన పరిస్థితి ఉంది. డ్రైనేజీలు, వర్షపు నీరు ముందుకు వెళ్లక ఆనీరంతా ప్లాట్‌ఫాంపై చేరి రైతులు ఉంచిన పత్తి, వేరుశనగ ఇతర పంట ఉత్పత్తులన్నీ ఆ వర్షపు మడుగు నీటిలో కొట్టుకుపోతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తెచ్చిన వేరుశనగ ఆ వర్షపు నీటిలో తడిచి తీవ్రంగా నష్టపోయారు.



త్వరలోనే పనులు ప్రారంభిస్తాం..

గత ఏడాది పాత యార్డులో దిగుబడులు తడవకుండా రూ.14కోట్లతో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. ప్లాట్ ఎత్తు, డ్రైనేజీలు మరమ్మతుల కోసం ప్రతిపాదించాం. ఆమోదం తెలపాల్సి ఉంది. ప్రస్తుతం రూ.1.38కోట్ల పనులకు టెండర్ పూర్తయింది. రూ.70లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, దుకాణాల ముందు గట్టరులు రూ.28లక్షలు, మరుగుదొడ్లు తాగునీటి కోసం పనులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం.

● సుబ్బారెడ్డి ఈఈ, మార్కెటింగ్ శాఖ, కడప

మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ ఆదోని మార్కెట్ యార్డ్‌లో పర్యటించి డ్రైనేజీలు ప్లాట్‌ఫాంలా ఎత్తు పెంపు, షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అదే తడువుగా ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారెడ్డి రూ.21 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఏడాది గడిచినా కాగితాలకే పరిమితమయ్యాయి



ఇటీవల కురిసిన వర్షానికి వేరుశనగ దిగుబడుల మధ్య ప్లాట్‌ఫాంపై నిలిచిన నీరు

రూ. ఐదు కోట్లతో..

2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం టీఎంసీ యార్డులో రూ.5కోట్లతో పత్తి దిగుబడులు తడవకుండా జంబో కవర్డ్ షెడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించింది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పిల్లర్లు వేశారు. ప్రభుత్వం మారడంతో పైకప్పు పనులు మిగిలిపోయాయి. చేసిన పనులకు అధికారంలోకి వచ్చిన వైకాపా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. కవర్డ్ పైకప్పు వేయాలని కాంట్రాక్టర్‌కు పలుమార్లు కోరినా బిల్లు మంజూరు కాకపోవడంతో ముందుకు రాలేకపోయారు. మూడుసార్లు టెండరులు పిలిచినా ఒక్కరు కూడా టెండర్ వేసేందుకు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వంలోను పనులు మాత్రం ముందుకు సాగక మొండి గోడలకే పరిమితమైంది.

100కు పైగా దుకాణాలు శిథిలావస్థలో..

మార్కెట్‌లో 350కి పైగా దుకాణాలు ఉన్నాయి. ఇందులో 100కు పైగా దుకాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పైకప్పులన్నీ పెచ్చులూడి వర్షపు నీటికి గోడలన్నీ నెమ్ము చేరి గోడలు బీటలు వాడుతున్నాయని కమీషన్ ఏజెంట్లు వాపోతున్నారు. దుకాణాల ముందు ఉన్న రేకుల షెడ్డు నుంచి వరండాలో వర్షపు నీరు కిందికి వెళ్లేందుకు సరైన డ్రైనేజీలు లేకపోవడంతో ప్లాట్‌ఫాం పైకి నీరు చేరుతున్నాయి. పంట ఉత్పత్తులన్నీ తడిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

నంద్యాల టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన పట్టణంలోని విద్యుత్తు కార్యాలయం వద్ద చోటు చేసుకున్నట్లు ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా తెలిపారు. వివరాలు.. పట్టణంలోని విశ్వనగర్‌కు చెందిన సుంకి రెడ్డి(62) అనే వృద్ధుడు గురువారం ఉదయం వాకింగ్‌కు వెళ్లాడు. అదే సమయంలో విద్యుత్తు కార్యాలయం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ బైక్ స్పీడుగా వచ్చి అతడిని ఢీకొట్టింది. దీంతో సుంకిరెడ్డి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తపల్లి, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): నాగంపల్లికి చెందినశ్రీనివాసులు(58) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఏఎస్ఐ రామ్‌నాయక్ తెలిపిన వివరాలు.. నాగంపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య సరోజమ్మ పేరుమీద నాలుగెకరాల వ్యవసాయ భూమి ఉంది. భూమి విషయంలో భార్యాభర్తలు గొడవ పడుతుండేవారు. ఈ నెల 5న రాత్రి శ్రీనివాసులు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.



జీజీహెచ్‌లో అర్ధరాత్రి ఏమైంది?

- శిశువును ఎత్తుకెళ్లేందుకే వచ్చారా?
- హల్‌చల్ చేసిన ముసుగు దొంగలు
- చిన్నపిల్లల వార్డులో సెల్‌ఫోన్ చోరీ
- నిఘా వైఫల్యమే కారణమా?

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల(జీజీహెచ్)లో బుధవారం అర్ధరాత్రి ఏమైంది. అంతా నిద్రిస్తున్న వేళ ముసుగులు వేసుకున్న ఇద్దరు చిన్నపిల్లల వార్డు వద్దకు ఎందుకు వచ్చారు. శిశువులను ఎత్తుకెళ్లేందుకేనా? లేక సెల్‌ఫోన్ చోరీ చేయడానికి వచ్చారో తెలియదు. ఏదిఏమైనా జీజీహెచ్‌లో దొంగలు హల్ చేస్తున్నారు. రోగులు, వారి బంధువులు తెలిపిన వివరాలు.. కర్నూలు నగరానికి చెందిన ఓ మహిళ తన నాలుగు నెలల శిశువు అనారోగ్యానికి గురైతే వైద్యులు ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. రాత్రి తల్లి, శిశువు నిద్రపోయిన తర్వాత అర్ధరాత్రి ముసుగు వేసుకున్న ఓ ఇద్దరు దొంగలు వచ్చి వరండాలోని ఉన్న లైట్లను ఆర్పేసి ఐసోలేషన్‌లో ప్రవేశించారు. మంచం కింద నుంచి శిశువు దగ్గరకు వెళ్లి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా తల్లి మేల్కోవడంతో దొంగ పరారయ్యారు. మళ్లీ తెల్లవారుజామున ముసుగు దొంగ వచ్చి శిశువు దగ్గరకు వచ్చి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా.. సాధ్యం కాకపోవడం తల్లి దగ్గర ఉన్న ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. తెల్లవారుజామున మరో ఇద్దరు దొంగలు వచ్చి లైట్లు ఆఫ్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. సీసీ కెమెరాలు లేకపోవడం, సెక్యూరిటీ నిఘా వైఫల్యాల వల్ల ఇటీవల ఆసుపత్రి దొంగతనాలు ఎక్కువైపోతున్నాయి. ఆసుపత్రిలో కేవలం 140 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ సంఖ్యను పెంచి హాస్పిటల్‌లో రాత్రి పూట గస్తీని పెంచి దొంగతనాలు అరికట్టాలని రోగులు కోరుతున్నారు.



దొంగతనం జరిగిన చిన్న పిల్లల వార్డు

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

- పోలకల్లు జడ్పీహెచ్ఎస్‌ను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం
- ఎస్ఎస్ఏ రాష్ట్ర సంచాలకుడు శ్రీనివాసరావు

సి. బెళగల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎస్ఏ రాష్ట్ర సంచాలకుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రమా, ఉపాధ్యాయులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎంశ్రీ స్కూల్‌గా ఏర్పాటుచేసిన పోలకల్లు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అభివృద్ధి నిమిత్తం ఎస్ఎస్ఏ ద్వారా అదనంగా రూ 26.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో క్రీడల కోసం గ్రౌండు, కెమిస్ట్రీ ల్యాబ్, ఖోఖో కోర్టు, వంటశాల నిర్మించాలని సూచించారు. పోలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో పీఎంశ్రీ వింగ్ లెక్చరర్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ రాష్ట్ర సంచాలకుడు శ్రీనివాసరావు

తల్లిపాలు అమృతంతో సమానం

- ఐసీడీఎస్ పీడీ విజయ
- మహిళా శిశు సంక్షేమ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ

వెల్దుర్తి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ పీడీ విజయ అన్నారు. గురువారం లిమ్రాస్ ఫంక్షన్‌హాలులో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీలు, గర్భిణులు, బాలింతలకు 'తల్లిపాల వారోత్సవాలు' కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో లూక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడు, మండల కన్వీనర్ బలరాంగౌడు, వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఐసీడీఎస్ పీడీ విజయ 'తల్లిపాల' ప్రాముఖ్యతను వివరించారు. మహిళాశిశు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై సలహాలు, సూచనలు తెలిపారు. అన్నప్రాసన, సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్రీదేవి, సునీత, పద్మావతి, సరస్వతి, సుగుణమ్మ, అంగన్వాడీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సర్వే చేసి గుర్తింపు కార్డులిస్తాం

- డీపీవో భాస్కర్



కరివేములలో స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొన్న డీపీవో

దేవనకొండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని ప్రతి ఇంటికీ సర్వేతో గుర్తింపు లభిస్తుందని, సర్వే చేసి గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) జి. భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కరివేములలో సర్వే ప్రారంభించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేసి, గ్రామకంఠం గుర్తించి ఆన్‌లైన్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో కరివేముల, చెల్లెలచెలిమల గ్రామాలు సర్వేకు ఎంపికయ్యాయి. ఇంటి ఆస్తి కొలతల తీసుకునేందుకు ఇంటిపన్ను రసీదు, ఇంటి నెంబరు ఉండాలన్నారు. కొలతల ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రతి ఇంటికి గుర్తింపు కార్డు అందిస్తామన్నారు. పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీరామ్‌నాయక్, లక్ష్మన్న, రఫీ, నబీరసూల్, సునీల్, రంగమ్మ, సునీత, తులసి పాల్గొన్నారు.

పంటలకు ఈక్రాప్ తప్పనిసరి

జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి



ఏ.గోకులపాడులో పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి

కల్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈక్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి సూచించారు. గురువారం మండలంలోని ఏ.గోకులపాడు గ్రామంలో ఆమె పంటనమోదు కార్యక్రమంలో పాల్గొని ఈ-పంట నమోదును పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంట నమోదు త్వరగా పూర్తిచేసి ఈకేవైసీ కూడా పూర్తిచేయాలని వీఏఏలను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయ పరికరాలను వ్యవసాయ యాంత్రీకరణ జాబితా అనువర్తనం అనే యాప్‌లో పొందుపరిచి, కొత్తగా వ్యవసాయ పరికరాలు అవసరం ఉన్న జాబితా సేకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు సాలురెడ్డి, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, వీఏఏ రక్షిత, రైతులు పాల్గొన్నారు.

బురద గుంటలో వ్యక్తి మృతదేహం

కొలిమిగుండ్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నాపరాళ్ల ఫ్యాక్టరీల వేస్ట్ వాటర్ నిల్వ ఉండే బురద గుంటలో గురువారం ఉదయం మృతదేహం లభ్యమైంది. వివరాలివీ.. కర్నూలు జిల్లా కల్లూరుకు చెందిన పింజారి చాంద్‌బాషా(27) తన తండ్రి పీరాతో కలిసి లారీ క్లీనర్‌గా పనులు చేసుకోవడానికి కొలిమిగుండ్లకు వచ్చారు. స్థానిక విజయసాయి లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో ఉంటూ తండ్రి పీరా లారీ డ్రైవర్‌గాను, కుమారుడు చాంద్‌బాషా క్లీనర్‌గాను పనులు చేసుకుంటున్నారు. అయితే మంగళవారం మద్యం తాగి చాంద్‌బాషా కొలిమిగుండ్ల టౌన్‌లోకి వెళ్లి వస్తానని చెప్పి కనిపించకుండా పోయారు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో తండ్రి పీరా వెతికారు. అయినా ఆచూకీ లభించలేదు. తల్లి కుటుంబ సభ్యులు వెతుకుతుండగా గురువారం ఉదయం ట్రాన్స్‌పోర్ట్ సమీపంలోని నాపరాళ్ల ఫ్యాక్టరీ బురద గుంటలో మృతదేహం లభ్యమైంది. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సీఐ రమేష్‌బాబు ఆదేశాల మేరకు ఏఎస్ఐ బాబాఫక్రుద్దీన్ ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని యబటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సారా స్వాధీనం

కర్నూలు అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఆటోలో సారా తరలిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సీఐ చంద్రహాస్ తెలిపారు. గురువారం కల్లూరు మండలం కొల్లంపల్లి తండాకు చెందిన లక్ష్మీబాయి, పెద్ద కొట్టాలకు చెందిన మహబూబ్ బాషా సారాను లక్ష్మీపురం గ్రామంలోని సంధ్య పోగు కనక సూర్యం ఇంటి ముందు దింపుతుండగా సీజ్ చేశామని తెలిపారు. ఆటో, 3 సంచుల్లో 600 ప్యాకెట్లు(60) లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు పంపామని తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ కె.నవీన్ బాబు, కానిస్టేబుళ్లు, సిబ్బంది ఈరన్న, మధు, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఎం. రాజు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటిచెప్పండి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): దేశభక్తిని చాటి చెప్పేలా పంద్రాగస్టు వేడుకలు, తిరంగ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాల ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ (ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా) కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతోందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పతాక ప్రదర్శనలు, రంగోలీ పోటీలు, పతాక రాఖీ తయారీ, వర్క్‌షాప్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. హర్‌ఘర్ తిరంగ సెల్ఫీ పాయింట్, బూత్‌లను ఏర్పాటు చేసి సెల్ఫీ ఫోటోలను 'హర్‌ఘర్‌తిరంగ' వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెట్కూరు సీఈవో కే.వేణుగోపాల్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీఈవో శామ్యూల్ పాల్, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

రూ.9 లక్షలు కాజేశారు

- విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌పై మార్క్‌ఫెడ్ యాజమాన్యం ఫిర్యాదు

హాలహర్వి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): బాపురం, నిట్రవట్టి గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులకు అందించిన ఎరువుల డబ్బులు రూ.9 లక్షలు చెల్లించకుండా కాజేశారని మార్క్‌ఫెడ్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. రైతులకు అందించే యూరియా, కాంప్లెక్స్ ఎరువులను పంపిణీ చేసి ఆ డబ్బును తిరిగి బ్యాంకు ద్వారా కంపెనీ చెల్లించాలని, అయితే అగ్రికల్చర్ అసిస్టెంట్ డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో బాపురం, నిట్రవట్టికి ఎరువులు ఇవ్వలేమని తేల్చి చెప్పారు. త్వరలో డబ్బులు చెల్లించకపోతే ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. అదేవిధంగా పచ్చారపల్లి రైతులతోనూ రాయితీ యంత్రాలు ఇస్తామని డబ్బులు వసూలు చేసినట్లు గ్రామ రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని ఆలూరు ఏడీఏ చెంగల్‌రాయుడు దృష్టికి తీసుకెళ్లగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కంపెనీకి చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం వాస్తవమేనని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే ఆయనపై చర్యలు ఉంటాయని చెప్పారు.

లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

బస్సు డ్రైవర్లకు గాయాలు

వెల్దుర్తి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): లారీని ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో బస్సు ముందు భాగం ధ్వంసం కావడంతో పాటు డ్రైవర్లకు గాయాలైన ఘటన వెల్దుర్తిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. బెంగళూరు నుంచి మార్నింగ్‌స్టార్ ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన సూపర్‌లగ్జరీ బస్సు హైదరాబాదుకు వెళ్తుంది. మార్గమధ్యలో తెల్లవారుజామున జాతీయరహదారి-44 లద్దగిరి క్రాస్‌రోడ్డు వద్ద ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ముందర స్పీడ్ బ్రేకర్ ఉన్నందున లారీ డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న బస్సు గమనించకుండా లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్లు అనిల్, సిద్దు విలాస్‌కు గాయాలయ్యాయి. బస్సు ముందు భాగం నుజ్జయింది. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు. బస్సును క్రేన్ సాయంతో రోడ్డుపక్కకు తరలించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికులు ఇతర వాహనాలలో తరలివెళ్లారు.

మహాసభలకు వేలాదిగా తరలిరావాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య



మాట్లాడుతున్న గిడ్డయ్య

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9.10,.11 తేదీలలో జరిగే సీపీఐ జిల్లా 24వ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలిరావాలని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల సందర్భంగా 9న 11 గంటలకు జిల్లా పరిషత్ నుంచి పాతబస్టాండు వకు మహాప్రదర్శన, అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. రాయలసీమ సంగ్రాభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య, డి.జగదీష్ హాజరై ప్రసంగిస్తారన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్షుడు కె.జగన్నాథం, సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, రామక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం



మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలు హర్షనీయమని మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలు, బ్రాహ్మణులకు రాయితీలు ప్రకటించడం, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొని వచ్చారని, జూన్ 12న తల్లికి వందనం, ఈ నెల 2న రైతు బంధు అమలు చేశామని తెలిపారు. ప్రస్తుతం క్యాబినెట్ నిర్ణయం మేరకు చేనేతలకు ఉపయోగించే మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడమే కాక, జీఎస్టీని కూడా ప్రభుత్వమే చెల్లించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.

సహకార పరపతి సంఘం అధ్యక్షుల ఎంపిక



హుస్సేనాపురం, నన్నూరు, ఓర్వకల్లు సొసైటీల అధ్యక్షులు సీఎన్.సుధాకర్ రెడ్డి, డి.నాగేశ్వర రెడ్డి, సుధాకర్ రావు

ఓర్వకల్లు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సహకార పరపతి సంఘం సొసైటీ అధ్యక్షుల జాబితాను గురువారం ప్రభుత్వం ప్రకటించింది. హుస్సేనాపురం సొసైటీ అధ్యక్షుడిగా పాలకొలను గ్రామానికి చెందిన సీఎన్.సుధాకర్‌రెడ్డి, సభ్యులుగా సంజీవ(సోమయాజులపల్లె), ఎస్.మాలిక్‌బాషా(హుస్సేనాపురం) ఎంపికయ్యారు. ఓర్వకల్లు సొసైటీ అధ్యక్షుడిగా కన్నమడకల గ్రామానికి చెందిన సుధాకర్‌రావు, సభ్యులుగా చెన్నూరు భాస్కరరెడ్డి(ఓర్వకల్లు), కమ్మ రాజశేఖర్ (బ్రాహ్మణపల్లె), నన్నూరు సొసైటీ అధ్యక్షుడిగా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన డి.నాగేశ్వరరెడ్డి, సభ్యులుగా రామాంజనమ్మ(ఉప్పలపాడు), కమ్మ తిమ్మారెడ్డి(నన్నూరు) ఎంపికయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వల్ల ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చొరవతో పార్టీ అధిష్టానం తమకు అవకాశం కల్పించిందని ఎంపికైన అధ్యక్షులు, సభ్యులు తెలిపారు. రైతుల శ్రేయస్సు, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

'రవీంద్ర' విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకుడు పుల్లయ్య

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగిన స్టీమ్ ఇన్నోవేషన్ లీగ్ 2కె-2025 ఇండియాస్ లార్జెస్ట్ ఏఐ అండ్ రోబోటిక్ కాంపిటీషన్ ఫోకస్డ్ అరౌండ్ ఇన్నోవేషన్ పేరుతో నిర్వహించిన పోటీల్లో కర్నూలు అబ్బాస్‌నగర్‌లోని రవీంద్ర పాఠశాల విద్యార్థినులు ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన డూయల్ పర్పస్ వీల్ చైర్స్ స్ట్రెచ్చర్ డెడ్ ఫర్ హాస్పిటల్స్ నమూనాను విద్యార్థినులకు రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 335 జట్లు పాల్గొనగా.. అందులో కర్నూలు రవీంద్ర బాలికల పాఠశాల విద్యార్థినులు ఆసీఫా, సమీరా, లిఖిత ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థినులను జి.పుల్లయ్య, చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, అకడమిక్ అడ్వైజర్ డా.మమతా మోహన్, వైస్ చైర్మన్ డా.వంశీధర్ అభినందించారు.

తాగునీటి పథకాల పరిశీలన

సి.బెళగల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మనదొడ్డి, సంగాల, గుండ్రేవుల, కొండాపురం గ్రామాల్లోని తాగునీటి పథకాలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్ గురువారం పరిశీలించారు. ఏఈ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని బోర్లకు మరమ్మతులు చేయించాలని సర్పంచులకు ఆదేశించారు. ఆయన వెంట సర్పంచులు ఉన్నారు.

రైతుబజార్లలో ప్లాస్టిక్ వినియోగం నిషేధం

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నగరంలోని సి.క్యాంపు, అమీన్ అబ్బాస్‌నగర్, కొత్తపేట రైతుబజార్లలో ప్లాస్టిక్ కవర్లను వినియో గించకుండా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గురు వారం కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతు బజారులో ఎస్టేట్ అధికారి కళ్యాణమ్మ, హార్టికల్చర్ అసిస్టెంట్ శివకుమార్ వ్యాపారులను కార్యాలయానికి పిలిపించి ప్లాస్టిక్ కవర్లను వాడరాదని, నూలుతో తయారు చేసిన కవర్లనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారులు చిన్నస్వామి, గోపాల్, హనుమంతు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న అధికారులు

అదనపు పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయం తెలపాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలపాలని రిటర్నింగ్ అధికారి, నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. గురువారం నగర పాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేర కు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. సమావేశంలో తహసీల్దారు రవికుమార్, డిప్యూటీ తహసీ ల్దారు ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలు మార్గదర్శకులు కావాలి: నగరంలో పారిశ్రామిక వేత్తలు పేదప్రజల అభ్యున్నతికి సహకారం అందించి మార్గదర్శకులు కావాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం ఎస్టేట్‌లోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన పీ4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు పరిచేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, నోడల్ అధికారులు వాజిద్, మన్సూర్, సొహైల్, రాజు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్వో విశ్వనాథ్

మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయలు

● నగర బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయలు అని నగర బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు, కళారత్న పత్తి ఓబులయ్య కొనియాడారు. గురువారం కృష్ణరాయల 516వ పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కిసాన్‌ఘాట్ వద్ద గల శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పత్తి ఓబులయ్య మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష మాధుర్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత శ్రీకృష్ణదేవరాయలకే దక్కుతుందని శ్లాఘించారు. నగర బలిజ సంఘం అధ్యక్షుడు గాండ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి మండ్లెం రవికుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించి, ఆయన చేసిన మంచి పనులును నేటి తరం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సంఘం ప్రధాన సలహాదారు డాక్టర్ సింగంశెట్టి సోమ శేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు బలిజ లకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస మూర్తి, శేలేష్, కార్పొరేటర్ స్వామిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పవన్‌కు మార్, విజయ్‌కుమార్, విజయభాస్కర్, కిరణ్మయి, ప్రకాశ్‌బాబు, ఆంజనే యులు, చలపతి, ఈరన్న, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నగర బలిజ సంఘం నాయకులు

నులిపురుగులను నివారిద్దాం

నోడల్ అధికారి డాక్టర్ రఘు



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నోడల్ అధికారి డాక్టర్ రఘు

ఓర్వకల్లు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఆల్బెండజోల్ మాత్రలతో విద్యార్థుల్లో నులిపురుగులు నివారిద్దామని నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. గురువారం మండలంలోని నన్నూరు పీహెచ్‌సీ పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. కడుపులో నులిపురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీ నత, పోషక లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపు నొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఆరు నెలలకొకసారి ఆల్బెండజోల్ మాత్రలు వాడాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు భువనతేజ, సామాజిక ఆరోగ్య అధికారి మహేశ్వరమ్మ, ప్రాజెక్టనిస్టు ఖలీల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌హెచ్ సర్వీసు రోడ్లు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని జాతీయ రహదారిపై సర్వీసు రోడ్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి ఆరోపించారు. గురువారం బళ్లారి చౌరస్తా నుంచి ఆటోనగర్ వరకు జాతీయ రహదారిపై సర్వీసు రోడ్లను కమిటీ బృందం పరిశీలించింది. పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు రోడ్డు ట్యాక్స్, టోల్‌గేట్ చార్జీలు పెంచి వేలకు వేలు వసూలు చేసుకోవడమే పరమావధిగా మారిందన్నారు. సర్వీసు రోడ్లపై లైట్లు వేయరు...గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయరని విమ ర్శించారు. సభ్యులు వి.రహంతుల్లా, జి.నారాయణ, ఎండీ షాహుద్దీన్, చిత్తారి వెంకటవర్మ, జే.నాగయ్య, ఎస్.అన్వర్ బాషా పాల్గొన్నారు.

తల్లిపాలతో ఆరోగ్యం: సీడీపీవో



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కోడుమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపిస్తే ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో వరలక్ష్మీ దేవమ్మ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాయలంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు తాపించడం వలన భవిష్యత్తులో షుగర్, అస్తమా వంటి అనేక వ్యాధుల నుంచి కాపాడవచ్చని అన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయకుమారి, పద్మావతి, రాజమ్మ, మల్లేశ్వరమ్మ, జరీనా పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

కోడుమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కోడుమూరు పట్టణానికి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యారు. 2025-2026 సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి ప్రవేశానికి ఇటీవల పరీక్ష నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాణి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్న పృధ్వీనాథ్, కౌశిక్‌రెడ్డి, ప్రణీత్, శ్రీకర్, పరంజిత్, లోకేష్, శ్రీనివాస్, విష్ణు అనే విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో విజయం సాధించి సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యారు. ఈసందర్భంగా శ్రీవాణి కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ సుధాకర్‌ను విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.

విచారణ చేపట్టాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కోడుమూరులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సరస్వతి ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురైందని, ఈ విషయంపై విచారణ చేపట్టాలని మాలవిద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో కోరారు. హాస్టల్ వెల్ఫేర్, అసిస్టెంట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోవాలి

● డాక్టర్ చల్లా వాసురెడ్డి



మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్రదర్శన చేస్తున్న యువకులు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నేటి భారతీయ యువత స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోవాలని వీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ చైర్మన్, అంకాలజిస్టు డాక్టర్ చల్లా వాసురెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్వదేశీ ఉద్యమ దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహాత్ముడి విగ్రహం వద్ద ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. స్వదేశీ ఉద్యమ స్ఫూర్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా వాసురెడ్డి మాట్లాడుతూ 1905లో బెంగాల్ విభజన అనంతరం పాల్, లాల్, బాల్ (బిపిన్ చంద్రపాల్, లాలా లజపతి రాయ్, బాలగంగాధర్ తిలక్)లు స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో యువత నేడు అమెరికా చేస్తున్న ఆధిపత్య దురాగతాలపై స్వదేశీ ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓకల్ టు లోకల్, లోకల్ టు గ్లోబల్ అనే సిద్ధాంతం నమ్ముకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇదే రోజున హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ శత జయంతి నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బి.వెంకటరాముడు, వెంకటేశ్, సోమన్న, ఉమా మహేష్, ఆచారి, శిరీష్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

కోడుమూరు రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరులో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు ఆంధ్రయ్య, జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్ర హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నాయకంటి మధు, జిల్లా మండల నాయకులు లక్ష్మన్న, రాజు, నాగేష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కర్నూలు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నగరంలోని ఓ సమావేశ భవనంలో జరి గిన ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ హాజరై నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా సూరిబాబు, ఉపాధ్యక్షుడిగా దేవపుత్ర, ప్రధాన కార్యదర్శి ఆంజనే యులతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

టీటీడీ ప్రత్యేక కార్యక్రమాలు: మల్లు వెంకటరెడ్డి

కర్నూలు కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని టీటీడీ హిందూ ధర్మ ప్రచార (హెచ్‌డీపీపీ) పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ హెచ్‌డీపీపీ ఉమ్మడి జిల్లా కార్య నిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఇందుకు సంబంధించిన ఫ్లెక్సీని నగర శివారులోని శ్రీ గోదారంగనాథ స్వామి దేవస్థానంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త, మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, ఇతర ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. మల్లు వెంకటరెడ్డి మాట్లాడుదూ ఈనెల 9న శ్రావణ పౌర్ణమి రోజున నగర శివారులోని గోదారంగనాథ స్వామి దేవ స్థానంలో, నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం, రేవనూరులోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో రక్షా బంధన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ఈనెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీరుక్మిణి పాండురంగస్వామి దేవస్థానంలో, గోశాలలో, నంద్యాలలోని పద్మావతి నగర్‌లోగల శ్రీకృష్ణమందిరం, రెవనూరులోని శ్రీలక్ష్మీ చెన్నకేశవయ స్వామి దేవస్థానంలో, ఆదోనిలోని శ్రీకృష్ణ మందిరంలో గోపూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గోకులం ప్రతినిధులు బాలసుధాకర్, వేముల జనార్ధన్, తల్లం సురేష్, పాలాది సుబ్రహ్మణ్యం, తుమ్మేపల్లి శ్రీనివాసరావు, రవి, మహేశ్వర్‌రెడ్డి, పుల్లయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న గోదాగోకులం ప్రతినిధులు

ఈక్రాప్ చేయించాలి: తహసీల్దార్



మాట్లాడుతున్న తహసీల్దార్ విద్యాసాగర్

ఓర్వకల్లు, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈక్రాప్ తప్పనిసరిగా చేయించాలని తహసీ ల్దార్ విద్యాసాగర్ సిబ్బందికి సూచించారు. గురువారం ఓర్వకల్లులోని ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్వో, వీఆర్ ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో మధుమతి హాజరై మాట్లాడారు. ఈక్రాప్ బుకింగ్‌తోనే పంటల బీమా, నష్టపరిహారం, పంట కొనుగోళ్లు తదితర పథకాలు వర్తిస్తాయన్నారు. ఈనెల 14లోగా పంటల బీమా కోసం దరఖాస్తు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, ఎంఈవోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నేడు లలితాపీఠంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

కర్నూలు కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పాతనగరంలో జమ్మిచెట్టు సమీపంలోని లలితాపీఠంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా, ముత్తయిదు వులకు అఖండ సౌభాగ్యం ప్రసాదించాలని కోరుతూ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు లలితా పీఠం పీఠాధిపతి గురు మేడా సుబ్రహ్మణ్య స్వామి తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద మహిళలతో సామూహిక కుంకుమార్చన, 108 కలశాలతో 108 మంది ముత్తయిదు వులతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజ అనంతరం 108 మంది మాతృమూర్తులకు చీరె, ఒడి బియ్యం, పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు అందజేస్తామని పీఠాధిపతి తెలిపారు.



అమ్మవారిని పూలతో అలంకరిస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో 'పసుపు-పారాణి'

కర్నూలు కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పాతనగరంలోని సాయిబాబా దేవస్థానంలో శ్రావణమాసం రెండో గురువారం సందర్భంగా ముత్తయి దువులకు పసుపు-పారాణి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవస్థానానికి విచ్చేసిన ముత్తయిదువులకు కుంకుమ, పసుపు, గాజులు, కాళ్లకు పారాణి, ఫల తాంబూలాలు అంద జేశారు. ఆలయ పాలక మండలి కమిటీ సభ్యులు మురళీ మనోహర్, దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఎస్‌జీ మహాబలేష్ పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో వార్డెన్లు మెనూను అమలు చేయడం లేదని, మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమ సంఘం అధికారి ప్రసూనకు పీఎస్‌యూ జిల్లా శాఖ గురు వారం వినతి పత్రం సమర్పించింది. పీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ శ్రావణ మాసం పేరుతో కోడిగుడ్లను విద్యార్థులకు అందించడం లేదని, అయితే బిల్లులో వాటిని పెట్టినట్లు వార్డెన్స్ రికార్డుల్లో నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తెలిపారు. హాస్టల్ గదుల్లో ఫ్యాన్లు ట్యూబ్‌లైట్లు లేవని, కొంత మంది వార్డెన్లు పని చేసే చోట నివాసం ఉండడం లేదని అన్నారు.

మాణిక్యం ఠాగూర్‌ను కలిసిన నాగ మధుయాదవ్

కర్నూలు అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్‌ను యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి నాగ మధుయాదవ్ కలిశారు. గురువారం ఢిల్లీలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం నాగ మధుయాదవ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

సి.బెళగల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చునని జిల్లా ఉద్యాన శాఖ శాస్త్రవేత్త మదన్మోహన్ అన్నారు. గురువారం మండలంలోని పోలకల్లు, సంగాల గ్రామాల్లో రైతులు పులిరాజు, వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు. ఆయన వెంట క్షేత్రస్థాయి పరిశీలకులు లలిత, శశికాంత్, దేవ, రైతులు ఉన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

కోడుమూరు రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరంట్ల గ్రామపంచాయతీని జడ్పీ సీఈవో నాసరరెడ్డి గురువారం తనిఖీ చేశారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో కిశోర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌లకు సూచించారు. సేకరించిన తడి, పొడి చెత్త నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు.

ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం

కోడుమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సీపీఎం, సీపీఐ నాయకులు ఆధ్వర్యంలో చేనేత కార్మికుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గరకు చేరుకుని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చేనేత కార్మికులు బుగిడె తిమ్మప్ప, మస్తాన్‌వలికి సన్మానించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జీపీ వీరన్న, లక్ష్మన్న, మాధవస్వామి, రమేష్, శేఖర్, కుమార్, బుడ్డన్న సీపీఎం నాయకుడు రాజు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

చేనేత వస్త్రాలపై అవగాహన అవసరం

క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు

కర్నూలు అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): చేనేత వస్త్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. కట్టా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ చేనేత వస్త్రాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫసల్ బీమాకు గడువు పొడిగింపు

మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఫసల్ బీమా పథకం డబ్బు చెల్లించేందుకు ఈ నెల 14వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు వ్యవసాయ శాఖ అధికారి రవి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఫసల్ బీమా చెల్లించడంతో అతివృష్టి, అనావృష్టితో పంటలు ఏవైనా దెబ్బతింటే ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందన్నారు. ఫసల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



హాలహర్వి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి):హాలహర్వి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది పేద ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతిలో వెలువడిన 'పీహెచ్‌సీలో వైద్యులు లేరు' అనే కథనానికి స్పందించి విచారణకు వచ్చామన్నారు. సిబ్బందిని పిలిచి వైద్యం అందించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారి మన్సూర్‌వలితో మాట్లాడుతూ గ్రామాల్లో ఎంఎల్‌హెచ్‌పీలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే విచారణ జరిపి తమకు నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అందించే మందులను వృథా చేయకుండా పేదలకందేలా చూడాలన్నార. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

దేవనకొండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): దేవనకొండలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఇన్‌చార్జీ ఎంపీడీవో గోపాల్, పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్, సర్పంచు భర్త మాల బండ్లయ్య భూమి పూజ చేశారు. రూ.6 లక్షలతో బస్టాండ్ సమీపంలోని కాలనీ వద్ద సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, చెరువు కట్ట వద్ద సైడ్ కాలువల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. టీడీపీ నాయకుడు ఆకుల వీరేష్, మలకన్న, రాజసాబ్, సుభాన్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి అందేదెన్నడో?

● రెండు నెలలైనా అందని కూలి డబ్బులు ● కుటుంబ పోషణ భారమైందంటున్న కూలీలు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కూలికెళితేగాని కడుపు నిండని నిరుపేద జనం అగచాట్లు అన్నీఇన్నీ కావు... ఉపాధి పని చేయించుకుంటారు, కానీ కూలి ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి కుటుంబాన్ని పోషంచుకోవాల్సిన దుస్థితి నెలకొందని వారు పేర్కొంటున్నారు. కూలి డబ్బులు ఇచ్చి మా ఆకలి తీర్చడయ్యా అంటూ వేడుకుంటున్నారు. మద్దికెర మండలంలో ఉపాధి కూలీల పరిస్థతి ఇదీ... మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసి రెండు నెలలు పైబడుతున్నా కూలీల ఖాతాలోకి ఆరు వారాల బిల్లులు నేటికీ జమ కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని కూలీలు పేర్కొంటున్నారు. పనుల చేసినా డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మండలంలో మొత్తం 11 గ్రామాలు ఉన్నాయి. 10వేల జాబ్‌కార్డులు ఉండగా.. ప్రతి రోజూ 8 పంచాయతీల పరిధిలో 5 నుంచి 6వేల మంది కూలీల వరకు పనులకు వెళ్తున్నారు. ఆరు వారాల కూలి ఇప్పటి వరకు జమ కాలేదని కూలీలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్దామనుకుంటే వర్షాలు పడకపోవడంతో ఆ పనులు కూడా లేవంటున్నారు. చేసిన పనులకు కూలి డబ్బులు రాకపోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాభావం నెలకొనడంతో వ్యవసాయ తోటల్లో కూడా పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ ప్రాంతంలో కేవలం వర్షాధార పంటలపైనే ఆధారపడి జీవనం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు పడలేదు కాబట్టి కూలీలకు పనులు దొరకడం లేదు.

మండలంలో మదనంతపురం, బొమ్మనపల్లి, ఎడవలి గ్రామాల్లో ఇక్కడ పనులు లేకపోవడంతో పనిబాట వలసకు ఇతర పట్టణ ప్రాంతాలకు వెళ్లారు. ఇప్పటికైనా 6వారాల కూలీలు అందించాలని కోరుతున్నారు.

ఆరువారాల డబ్బు జమ కాలేదు

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసినా సకాలంలో బిల్లులు రావడం లేదు. పనులు చేసి రెండు నెలలు దాటినా ఆరు వారాల డబ్బులు ఖాతాలోకి జమ కాలేదు. కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చాలా కాలంగా అప్పుతెచ్చి ఇంటి ఖర్చులకు వాడుకుంటున్నాం. ఆ అప్పునకు వడ్డీ తడిసి మోపెడైంది. ఇప్పటికైనా బిల్లులు చెల్లించి ఆదుకోవాలి.

\- హనుమన్న, మదనంతపురం

కూలీల డబ్బులు ఆన్‌లైన్ చేశాం



ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు ఆరు వారాలకు సంబంధించిన బిల్లులు ఆన్‌లైన్ చేశాం. కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నిధులు విడుదలైన వెంటనే కూలీల ఖాతాల్లోకి జమ అవుతాయి.

\- నర్సిరెడ్డి, ఏపీవో

తిరుమల నగర్‌లో రోడ్లపైకి వర్షపునీరు



తిరుమల నగర్‌లో రోడ్లపైకి చేరిన వర్షపు నీరు

ఆదోని, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తిరుమలనగర్‌లో వర్షపునీరు రోడ్లపైకి చేరింది. దీంతో విద్యార్థులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బంది పడ్డారు. మురుగు కాలువల వ్యవస్థ లేకపోవడంతో చిన్న వర్షం వచ్చినా ఇబ్బంది అవుతోందని వారు తెలిపారు. మురుగు కాలువల వ్యవస్థను ఏర్పాటు చేసి వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు.

ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ హేమలత

ఆదోని, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ హేమలత పేర్కొన్నారు. గురువారం టూటౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వి నాయక చవితిని అత్యంత పవిత్రతతో జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలపాల వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించాలని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలని సూచించారు. 31వ తేదీన ఆదివారం నిమజ్జనానికి ఉదయం 10 గంటలకు ఎల్ఎల్‌సీ కెనాల్‌కు తీసుకెళ్లాలని సూచించారు. అదే రోజు రాత్రి 10 గంటల్లోగా పట్టణంలోని అన్ని వినాయక మండపాలు నిమజ్జనం అయ్యేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత వినాయక కమిటీ సభ్యులకు ఉండాలని సూచించారు. సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగమయ్య, నల్లప్ప, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు విట్టా రమేష్, దేవిశెట్టి ప్రకాష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ఆలూరు రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ గురువారం ఢిల్లీలో వివిధ పార్టీల పార్లమెంట్ సభ్యులు శరద్‌పవర్, ముకుల్ వాసిక్, మాణిక్య ఠాగూర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయ క్రాంతినాయుడు, జిల్లా అధ్యక్షుడు వాల్మీకి అర్జున్‌లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ అంశంపై పార్లమెంటులో చర్చించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో పేద ప్రజల ప్రాణాలను నిలుపుతుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. 22 మందికి రూ.8.5 లక్షలు మంజూరయ్యిందన్నారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డీసీ అధ్యక్షులు కిష్టప్ప, బీజేపీ ఇన్‌చార్జి వెంకటరాముడు, బసవరాజు, టీడీపీ నాయకులు రామ్‌నాథ్‌యాదవ్, బెల్డోణ గోవింద్, రాముయాదవ్, అంపయ్య, మేకల రంగనాథ్, సతీష్, శ్రీనివాస్ గౌడ్, వన్నూరువలి, నరసప్ప, గూళ్యం రామంజి పాల్గొన్నారు.

ఘనంగా జీహేశ్వర జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న బీటీ నాయుడు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేనేతల ఆరాధ్యులు జీహేశ్వరస్వాముల జయంతి వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. గౌలీపేట అంబా భవాని దేవాలయంలో జీహేశ్వర స్వాములకు ఉదయం విశేష పూజలు చేపట్టారు. భజన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం పుర వీధులలో రథోత్సవాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు మీనాక్షి నాయుడు, సాయి ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయకులు వేరువేరుగా జీహేశ్వర స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త గోవిందరావు సకల సాలె సమాజ పెద్దలు గణేష్ నాగరాజు, పాంపాపతి, విక్రమ్ నాగరాజు పాల్గొన్నారు

కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయాలి

ఆదోని టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : పునాదులతోనే నిలిచిపోయిన మునిసిపల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, జిల్లా నాయకుడు దిలీప్‌దోకా డిమాండ్ చేశారు. గురువారం కాంప్లెక్స్‌ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంప్లెక్స్ షాపుల కోసం వేలంపాటలో పాల్గొని పెద్ద మొత్తంలో డబ్బును మునిసిపాలిటీకు గుడ్‌విల్ కింద చెల్లించిన వ్యాపారులు నిర్మాణం ఆగిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి నీరు చేరి ప్రమాదకరంగా మారిందని, రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రమాదం జరగక ముందే నిర్మాణం చుట్టు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని మునిసిపల్ రెవెన్యు అధికారి నాసిర్ అహమ్మద్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, దేవిశెట్టి వీరేష్, తాయన్న, నిసార్ అమహ్మద్, రామన్న యాదవ్ పాల్గొన్నారు.

పూడిక తొలగింపు పనుల పరిశీలన

ఆదోని టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని హావోడి వంకతో పాటు పెద్ద కాలువలలో జరుగుతున్న పూడిక తొలగింపు పనులను మునిసిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి కమిషనర్ కృష్ణతో కలిసి గురువారం పరిశీలించారు. వంకలలో పూడికతో పాటు అడ్డుగా ఉన్న ముళ్ల చెట్లను కూడా పూర్తిగా తొలగించాలని సిబ్బందికి సూచించారు. మునిసిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, డీఈలు వెంకట చలపతి, గోపీనాథ్, వైసీపీ నాయకుడు నాగరాజు,, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో అవార్డు అభినందనీయం

ఆదోని టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేనేత వర్గానికి చెందిన ధర్మవరం వాసి జుజారే నాగరాజ్‌కు డిజైనింగ్‌లో జాతీయ అవార్డు లభించడం అభినందనీయమని స్థానిక స్వకుల సాళే సమాజ్‌కు చెందిన అర్కట్ యువరాజ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన చేసిన అనేక చేనేత డిజైన్‌లకు రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు లభించాయని, చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా నేడు జాతీయ అవార్డును అందుకోవడం సంతోషకరమన్నారు.

రైతు బాంధవుడు స్వామినాథన్



నివాళులర్పిస్తున్న రైతు సంఘం నేతలు

ఆదోని రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఏకైక వ్యక్తి ఎంఎస్ స్వామినాథన్ అని రైతు సంఘం నాయకులు వెంకటేశులు, రామాంజనేయులు, లింగన్న తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు.

పీఎం, సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న చేనేతలు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేనేత వర్గాలకు ఉచిత విద్యుత్ ప్రకటించడంపై సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు గురువారం చేనేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు. కిలిచినిపేట అంబా భవాని దేవాలయం వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు జిందే గడ్డి శంకర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత మగ్గాలకు 200యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. నాయకులు యువరాజు, రామకృష్ణ, శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెంగాళయదొడ్డి చెరువుకు జలహారతి



చెరువుకు జలహారతి ఇస్తున్న చైర్మన్ బసవరాజు, రైతులు

ఆస్పరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగళాయదొడ్డి మైనర్ ఇరిగేషన్ చెరువుకు గురువారం సాగునీటి సంఘం అధ్యక్షుడు బసవరాజు, రైతులు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బసవరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఈ చెరువుకు మంచిరోజులు వచ్చాయన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కా రణంగా చెరువు నిండుకుండలా తలపిస్తోందన్నారు. నాయకులు రామాంజనేయులు, రామకృష్ణ, వీరేష్, ఉరుకుందు పాల్గొన్నారు.

పెద్దచెరువును స్వాధీనం చేసుకోవాలి

ఆదోని రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆక్రమణకు గురైన పాండవగల్లు పెద్దచెరువును స్వాధీనం చేసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి లింగన్న, చెరువు సాధన కమిటీ అధ్యక్షుడు తాహేర్ వలి డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు నిండుకుండలా మారిందని, అయితే నీటిని ఆక్రమణ దారులు బయటకు వదులుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చెరువును స్వాధీనం చేసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గొర్రెల దొంగలను త్వరలో పట్టుకుంటాం: ఎస్ఐ

ఆదోని రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం ఆరేకల్లులో రెండు రోజుల క్రితం జరిగిన గొర్రెల చోరీపై దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. దాదాపు రూ.3లక్షలు విలువైన గొర్రెలను గుర్తుతెలియని దొంగలించి కారులో తీసు కెళ్లినట్లు తమకు సమాచారం అందిందని బాధితుడు మేకల నరస య్య తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొర్రెల దొంగలు ఎమ్మిగనూరు మండలం కడవెళ్లకు చెందిన వ్యక్తులని తమకు ప్రాథమిక సమాచారం ఉందని, లోతుగా దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు. గొర్రెలను దొంగతనం చేసిన వ్యక్తి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడేనని, ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

'హామీలను నిలబెట్టుకోవాలి'

పత్తికొండ టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతినాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఏపీవీబీఎస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి ఎంపీలను కలిసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రాలు సమర్పించారు. వాల్మీకి సంఘం నాయకులు అర్జున్, మాధవయ్య, రామలింగయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు టీడీపీలో వర్గాలు లేవు

● ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

ఆలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. గురువారం అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం భూమి పూజకు హాజరైన వారు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీలో అందరం కలిసి ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు



అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

పేదల ఆకలి తీర్చేందుకే సీఎం చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ డీసీ అధ్యక్షుడు నగరడోణ కిష్టప్ప, మాజీ జెడ్పీటీసీ ఏరూరు మీనాక్షినాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు రామ్‌నాథ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే 'వేదావతి' నిర్మాణం సాధ్యం



మాట్లాడుతున్న శీనప్ప

ఆలూరు రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వేదావతి ప్రాజెక్టు నిర్మాణం సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటారుకొండ శీనప్ప అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేదావతి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేదావతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు క్యాబినెట్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మొలగవల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొనకొండ్ల సోమన్న, విద్యాకమిటీ చైర్మన్ షేక్షావలి, జనసేన నాయకులు చంద్రమౌళి, రవి పాల్గొన్నారు.

'రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన'

ఆలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు చేసిన దాడి సరికాదని వైసీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌నాయుడు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో వైసీపీ నాయకుల మీద దాడి చేస్తున్నారన్నారు.

ఆస్పరి: ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై దాడి దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్‌రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది, బూత్ విభాగం జిల్లా కార్యదర్శి మసాల ప్రకాష్ విమర్శించారు. గురువారం స్థానిక గాంధీ పార్కులో విలేకరులతో వారు మాట్లాడారు. సొసైటీ మాజీ చైర్మన్ దుమ్మ నరసింహులు, ప్రకాష్‌యాదవ్, పూల శివయ్య పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

పత్తికొండ టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు దోమలబారిన పడకుండా ఫాగింగ్‌తో ప్రత్యేక నివారణ చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ ఎంపీడీఓ నరసింహ పేర్కొన్నారు. గురువారం మండలంలోని దేవనబండ, పందికోన గ్రామాల్లో సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

మద్దమ్మకుంటకు హంద్రీనీవా జలాలు



మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని ప్రజల దాహార్తి తీర్చే మద్దమ్మకుంటకు గురువారం హంద్రీనీవా నీరు విడుదల చే శారు. పూర్వం గ్రా మం ఎత్తు భాగం లో ప్రజల దాహార్తి తీర్చేందుకు 30 ఎకరాల్లో మద్దమ్మకుంటను త వ్వారు. వర్షాలు అంతంత మాత్రంగా ఉండటంతో పంచాయతీ సర్పంచ్ బండారు సుహాసిని, కార్యదర్శి శివకుమార్ గురువారం హంద్రీనీవా నీటిని పంపింగ్ ద్వారా మద్దమ్మకుంటకు సరఫరా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దమ్మకుంటలో నీరు నిల్వ ఉండటం వల్ల గ్రామంలోని ఆయా వీధుల్లో బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉంటుందని, అంతేగాక భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. నీరు విడుదల చేయడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'టీడీపీతోనే నాయీబ్రాహ్మణులకు న్యాయం'

మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే నాయీ బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పెరవలి రంగస్వామి, మంగళి శేఖర్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాజధానిలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 150 యూనిట్ల నుంచి 300 యూనిట్లు విద్యుత్ ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. నాయీ బ్రాహ్మణులకు అలాగే వృత్తిపై ఆధారపడుతున్న రాయితీ కింద పరికరాలు ఇవ్వాలని కోరారు.

నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి

మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఆర్థిక పరిపుష్టిగల వారు నిరుపేద కుటుంబీకులను దత్తత తీసుకోవాలని సర్పంచ్ విజయుడు, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో పీ-4 సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ-4లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఒక్కొక్కరు 5 కుటుంబాలను దత్తత తీసుకుంటే ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం నుంచి పథకాలు అందేలా వారి కష్టసుఖాల్లో పాల్పంచుకోవాలన్నారు. పీ-4 పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో స్వర్ణలత, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

'అసత్య ప్రచారాలను నమ్మొద్దు'

ఆదోని, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దని చైర్మన్ రాచోటి రామయ్య, సుబ్బయ్యశెట్టి పేర్కొన్నారు. గురువారం వన్‌టౌన్ సీఐ శ్రీరాంకు అసత్య ప్రచారం చేసిన చానల్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఒక యూట్యూబ్ చానెలో అవ్వ బ్యాంకు గురించి అవాస్తవాలను ప్రచారం చేశారన్నారు.

తుగ్గలి వైద్యుడిగా కిరణ్



మట్లాడుతున్న కిరణ్

తుగ్గలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తుగ్గలి ప్రభుత్వ వైద్యుడిగా కౌతాళం నుంచి బదిలీపై వచ్చిన కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన శీర్షికకు స్పందించి వైద్యుడిని నియమించారు.

వర్షంతో పంటలు కళకళ

మద్దికెర, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కళకళలాడుతున్నాయి. గత నెల రోజులుగా వర్షం జాడలేక ఎండుముఖం పట్టిన పంటలకు వర్షం రావడంతో జీవం పోసినట్లయింది. మండలంలో ఖరీఫ్‌లో 7,500 హెక్టార్లలో వేరుశనగ, పత్తి, కంది తదితర పంటలను సాగు చేశారు. వర్షాలు పడటంతో పంటలు బాగున్నాయనీ, అందువల్ల ఎరువులు ఎక్కువగా వాడకుండా తగిన మోతాదులో వాడాలని వ్యవసాయ శాఖ అధికారి రవి తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులతో సేద్యం చేయాలని సూచించారు. తద్వారా ఖర్చు తక్కువ లాభం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు.

దాహార్తి తీర్చండి సారూ..



'తాగునీరు అందక మా గొంతులు ఎండుతున్నాయి.. గుక్కెడు తాగు నీటి కోసం పనీపాట వదిలేసి క్యూలో కనిపెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. దయచేసి ప్రజాప్రతినిధులు, అధికా రులు మా పరిస్థితిని అర్థంచేసుకుని మాకు తాగునీరు అందించండి మహాప్రభో..' అంటూ కొత్తూరు వాసులు వేడుకుంటున్నారు. కొత్తురులో దాదాపు 1500 మంది జీవనం సాగిస్తున్నామన్నారు. వారానికి ఒకసారి మాత్రమే ట్యాంకులకు నీరు వస్తుందని, అప్పుడు గంటల తరబడి క్యూలో వేచి ఉండి తాగునీరు పట్టుకోల్సి వస్తోందని వారు తెలిపారు. ఇప్పటికైనా దయచూపాలని కోరుతున్నారు.

● తుగ్గలి, (ఆంధ్రజ్యోతి)

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న మాచాని సోమనాథ్, నాయకులు


చేనేత కార్మికురాలిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


వై హెచ్ఎల్ యాప్‌ను ప్రారంభిస్తున్న బుట్టా రేణుక

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సోమప్ప సర్కిల్‌లోని సోమప్ప విగ్రహానికి పూలమాలలు, నూలు దండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏపీ చేనేత కార్మిక సంఘంఅధ్యక్షులు కామర్తి, ప్రధాన కార్యదర్శి కాలప్పలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న భారత దేశంలో కేంద్రంలో రాష్ట్రంలో అనేక పార్టీల ప్రభుత్వాలు పాలిస్తున్న చేనేత కార్మికుల గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్లు ఇవాలన్నారు. వెంకటేశులు, తిమ్మప్ప, రాజు, ఎల్లప్ప పాల్గొన్నారు.

● పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని వైసీపీ ఇన్‌చార్జి బుట్టా రేణుక అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేనేతలు భారతీయ గ్రామీణ జీవనశైలికి ప్రతిరూపం చేనేత రంగం పునరుజ్జీవించాలంటే ప్రభుత్వాల మద్దతు ప్రజల అదరణ ముఖ్యమని అన్నారు. అనంతరం వైహెచ్ఎల్ యాప్ ప్రారంబించి దీని ద్వారా చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు, మార్కెట్ ఆవకాశాలను పొందెందుకు డిజిటల్ వేదిక అని అన్నారు. అనంతరం టీ డీ పీ మాజీ కౌన్సిలర్లు మధుబాబు, మల్లికార్జునలు వైసీపీలోకి చేరారు వీరికి బుట్టా రేణుక కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనీయర్ నాయకులు బుట్టా నీలకంఠ, రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు రుద్రగౌడ్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్, బషీరెడ్డి, నాగేషప్ప, కోటకొండ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురష్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో పలువురు చేనేత కార్మికులను ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని ఎంఎస్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న సంక్షేమపథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ దయాసాగర్, నియోజవర్గ కో-కన్వినర్ తొగట నరసింహులు, 19వ వార్డు ఇన్‌చార్జీ శిల్పి భాస్కర్, 27వ వార్డు ఇన్‌చార్జీ గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు బీఎల్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు కొరిశెట్టి జట్టప్ప, రవి, చేనేత శివ, కాశీం పాల్గొన్నారు.

● చేనేతవృత్తినే నమ్ముకుని ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఆ వృత్తిని విడువకుండా కుటుంబాలను పోషిస్తూ జీవనం సాగిస్తున్న చేనేతలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని టీడీపీ నాయకుడు మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురసరించుకుని చేనేతకార్మిక సంఘం నాయకులు, బీసీ నాయకులు టీడీపీ నాయకులు మల్లెల అల్‌ఫ్రెడ్ రాజును రాట్నం, శాలువాతో ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో చేనేతనాయకులు మాచాని శంకర్, పొబ్బతి నాగరాజు, నరసింహులు, సూర వెంకటేశ్వర్లు, బిజ్జె సతీష్ కుమార్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

● చేనేత పిత పద్మశ్రీ మాచాని సోమప్ప అడుగు జాడల్లో నడుస్తు ఆయన ఆశయాలు సాధిద్దామని ఆయన మునిమనవడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాచాని సోమనాథ్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టణంలోని సోమప్ప కూడలిలో ఉన్న పద్మశ్రీ మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన స్వగృహం దగ్గర చేనేతలను సన్మానించారు. కార్యక్రమంలో చేనేతనాయకులు పాల్గొన్నారు.


మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజును సన్మానిస్తున్న చేనేత కార్మికులు

ఆలూరు టీడీపీలో వర్గాలు లేవు

● ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నాగరాజు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి


అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

ఆలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గ విబేధాలు లేవని ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. గురువారం అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం భూమి పూజకు హాజరైన వారు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీలో అందరం కలిసి ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు

పేదల ఆకలి తీర్చేందుకే సీఎం చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. గురువారం ఆలూరు పట్టణం లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ డీసీ అధ్యక్షుడు నగరడోణ కిష్టప్ప, మాజీ జెడ్పీటీసీ ఏరూరు మీనాక్షినాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు రామ్‌నాథ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అసెస్మెంట్ బుక్‌లెట్ సిద్ధం చేయాలి

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు అసెస్మెంట్ బుక్‌లెట్‌ను సిద్ధం చేసుకోవాలని ఎంఈవో-1 ఆంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పెట్టే పరీక్షా పత్రాలను ఎక్కడబడితే అక్కడ పారివేయడం జరిగేదన్నారు. దీంతో విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎన్ని మార్కులు తెచ్చుకున్నారో అర్థం అయ్యేవి కాదన్నారు. అయితే ప్రస్తుతం విద్యార్థికి ఒక్కో బుక్‌లెట్ చొప్పున తయారు చేసి ప్రభుత్వం పెట్టే పరీక్షలను ఆ బుక్‌లెట్‌లోనే రాయించాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసిన బుక్‌లెట్‌లోనే మార్కులు నమోదు చేసి ఆన్‌లైన్‌లో భద్రత పరచాలన్నారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో-2 మధుసుదన్ రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం


కరపత్రం అందిస్తున్న నాయకులు

నందవరం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని జగ్గాపురం టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ లక్ష్మీదేవి, గడంగం నరసింహులు, గట్టాల రంగన్న అన్నారు. గురువారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా టీడీపీ అందించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో తిమ్మప్ప, గోపాల్, దస్తగిరి, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఎమ్మిగనూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రోడ్లపక్కన చెప్పులు కుట్టుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్న దళిత చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ చర్మకారుల వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సుమాల ఆంథోని కోరారు. గురువారం ఎమ్మిగనూరుకు వచ్చి కలెక్టర్ రంజిత్ బాషాను సంఘం ఆద్వర్యంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుంటెప్ప, రాజు, భాస్కర్, రాయప్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ తాలుకా అధ్యక్షుడు

మంత్రాలయం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలం వగరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తాలుకా అధ్యక్షులు జాఫర్ పటేల్ అన్నారు. గురువారం వగరూరు జడ్పీ ఉన్నత పాఠశాలను ఏఐవైఎఫ్ నాయకులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రహరిగోడ, మరుగుదొడ్లు, సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామనీ విద్యార్థులు తెలిపారన్నారు. పాఠశాలలో సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజు, మహ్మద్ హుశేన్, సయ్యద్, దూద్‌పీరా, విజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దేశాయి

నందవరం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేశాయి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఆయన ఎమ్మెల్యేను కలిశారు. మండలంలో ముగతి- నాగలదిన్నె రోడ్డు పూర్తి అధ్వాన్నంగా ఉందని త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. అలాగే నందవరం, నాగలదిన్నె గ్రామాల్లో విలేజ్ మార్కెట్లు ఏర్పాట్లు చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. నందవరం బీసీ కాలనీలోని పార్కు రోడ్డును పునరుద్ధరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు అన్ని సమస్యలపై సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించారన్నారు. త్వరలో పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రైతు సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పెద్దరాముడు, మండల పార్టీ మాజీ కన్వీనర్ రాముడు, బెస్త ఈరన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లి, నరసింహులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

మంత్రాలయం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తల్లి పాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి, తహసీల్దార్ రమాదేవి అన్నారు. గురువారం ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణంలో తల్లిపాల వారోత్సవాల ముగింపులో భాగంగా మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అలా ఇవ్వని పక్షంలో తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. తల్లి పాలు ముద్దు, డబ్బాపాలు వద్దు అనే నినాదంతో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, సూపర్‌వైజర్ సుమిత్రమ్మ, విజయకుమారి, భాగ్యలక్ష్మి బాయి, వీరగోవిందమ్మ, అఖిల, క్యాత్యాయని, అంగన్‌వాడీ కార్యకర్తలు భీమేశ్వరి, అనిత, మాధురి, తులశమ్మ, నాగవేణి, భారతి, లావణ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

పెద్దకడబూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరించడంలో తహసీల్దార్ గీతాప్రియదర్శిని విఫలం అయ్యారని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్ పటేల్, లక్ష్మన్న, గిడ్డయ్య, రామాంజి, వీరాంజనేయులు, గోపాల్ పాల్గొన్నారు.

ఉద్యోగులను అవమానిస్తే సహించం


సూపరింటెండెంట్ సుధాకు వినతి పత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆశా వర్కర్లను అవమానిస్తే సహించమని సీఐటీయూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం సిఐటీయూ తాలుకా కార్యదర్శి రాముడు మాట్లాడుతూ వైద్య రంగంలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆశా వర్కర్స్‌ను అవమానించడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు పడుతున్న ఇబ్బందుల గురించి అవమానాల గురించి సూపరిండెండ్ డాక్టర్ సుధాకు తేలియజేశారు. అనంతరం సూపరిండెంట్ డాక్టర్ సుధాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, విశాలక్ష్మీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంట కాదు .. ఆర్అండ్‌బీ రోడ్డు


ఆర్అండ్‌బీ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు


వాహనదారులు పడుతున్న ఇబ్బందులు

గోనెగండ్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి):ఈ చిత్రంలో కనిపిస్తున్నది హెచ్ కైరవాడి గ్రామం నుంచి ఆరు గ్రామాలకు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు. చిన్నపాటి వర్షంకు నీటి కుంటలా మారిపోయింది. ఈ దారి వెంట ప్రతి రోజు ఆర్టీసీ బస్సులు, కారులు, లారీలు, ద్విచక్రవాహనాలు పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, కులుమాల, అలువాల, పులకుర్తి, దైవందిన్నె గ్రామాలతో పాటు ఆగ్రామాల నుంచి కూడా ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు వీదులలోని వర్షంనీరు డ్రైనేజి కాలువ లేక పోవడంతో మురుగు నీరు ఆర్అండ్‌బీ రోడ్డులోనే నిలిచిపోతాయి. నీరు బయటకు వెళ్లేందుకు దారి లేదు. దీంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఆర్అండ్‌బీ అధికారులు సైతం ఈ రోడ్డుకు మర్మమతు చేద్దామన్నా ఆలోచన రాదు. గ్రామస్థులు, ఈ దారివెంట వెళ్లే ప్రయాణికులు పలుమార్లు ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించు కున్నప్పటికి ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి నీటిని నిలువ కుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి


తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఈవో, నాయకులు

మంత్రాలయం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో నిర్వహిస్తున్న రెండు ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి వీరికి వత్తాసు పలుకుతున్న ఎంఈవోను విధుల నుంచి తొలగిం చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్, రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘు, ఆఫ్రీది, కృష్ణలు డిమాండ్ చేశారు. వీరికి వత్తాసు పలుకుతున్న ఎంఈవో-1 షైనుద్దీన్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాఘవేంద్ర, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

జింక పిల్ల అధికారులకు అప్పగింత


జింక పిల్లను అధికారులకు అప్పజెప్పుతున్న రూరల్ పోలీసులు

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని కందనాతి గ్రామంలో ఓ రైతుకు జింకపిల్ల దొరికింది. కడివెళ్ల గ్రామానికి చెందిన సుభాన్‌సాహెబ్‌కు కందనాతిలో పొలం ఉంది. అయితే పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా జింకపిల్లను కుక్కలు తరమడాన్ని గమనించాడు. కుక్కల భారి నుంచి జింకపిల్లను కాపాడి స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు అప్పగించారు. పోలీసులు జింకపిల్లను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పారు. జింకపిల్ల ఆకలితో ఉండడాన్ని గమనించిన రైతు పోలీస్ స్టేషన్‌లోనే జింకపిల్లకు పాలుతాపి తన మానవతాదృక్పథాన్ని చాటుకున్నారు.

చెక్క రథంపై విహరించిన ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు చెక్క రథంపై విహరించారు. రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన శ్రావణ గురువారం శుభ దినంను పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో పండితులు,అర్చకులు రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపు పుష్కరిణి ప్రారంభం

రాఘవేంద్రస్వామి 354వ సప్తరాత్రోత్సవాల్లో రెండవ రోజు పుష్కరిణి ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెస్తున్నట్లు పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు తెలిపారు.గురువారం శ్రీమఠం పీఠాధిపతితో కలసి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు సీతారామిరెడ్డి ప్రయోగాత్మకంగా తెప్పోత్సవంపై విహరించారు. పీఠాధిపతి మాట్లాడుతూ బెంగుళూరుకు చెందిన ప్రకాశ్‌శెట్టి ఇచ్చిన విరాళంతో రూ. 3 కోట్లతో నిర్మిస్తున్న పుష్కరిణి పనులు పూర్తి అయ్యాయి. బృందావనం గెస్ట్‌హౌస్ సమీపంలో 165 అడుగులపొడవు 70 అడుగుల వెడల్పు 7.5 అడుగుల లోతుతో పుష్కరిణి పనులు చేపట్టారు.మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఎంతో ప్రతిష్టాత్మకంగా పుష్కరిణి పనులు నాణ్యత ప్రమాణాలతో భక్తులకు పుష్కరిణి అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశ్యంతో ఏఏఓ మాధవశెట్టి, మఠంమేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, ఈఈ సురేష్ కోణాపూర్, ఏఈ బద్రినాథ్ లు దగ్గర ఉండి కాంట్రాక్టర్ ఓబులయ్య, సైట్ ఇంజనీర్ ఉబ్బ శ్రీనావాసులు, సూపర్‌వైజర్ హనుమంతులు పనులు పూర్తిచేశారు. మెట్లు, చుట్టూ గోపురం, మధ్యలో శిలా పంటపం ఏర్పాటు చేశారు. 9న శనివారంపీఠాధిపతి చేతుల మీదుగా ప్రారంభిస్తుండటంతో పాణ్యంకు చెందిన పారిశ్రామికవేత్త బద్రినాథ్ దాదాపు రూ.7లక్షలు విలువచేసే తామర, లిల్లీ, అల్లేషియా, హెల్కోనియా, జరూంబేట్, వాటర్‌జాంబో, వాటర్‌పామ్ వంటి ఖరీదైన మొక్కలు విరాళంగా ఇచ్చి పుష్కరిణి చుట్టూ సుందరంగా తీర్చిదిద్దారు.


చెక్కరథంపై విహరిస్తున్న ప్రహాదరాయలు

రాఘవేంద్రుడి సన్నిధిలో రాజయోగ విద్యాశ్రమం గురూజీ

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నాటక లోని రాజయోగ విద్యాశ్రమం దేనా భగవత్ గురూజీ గురువారం మంత్రాలయానికి వచ్చారు. స్వామిజీకీ ఆలయ మహ ముఖద్వారం వద్ద శ్రీ మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ ఎస్కే శ్రీనివాస రావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్‌లు ఘనంగా స్వాగతం పలికారు.గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతులు సుబుధేంద్రతీర్థులు రాఘవేంద్ర స్వామి మెమొంటో, ఫల, పుష్ప, మంత్రాక్షింతలు , పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

హాలహర్వి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి):హాలహర్వి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది పేద ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ రఘురాంరెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతిలో వెలువడిన 'పీహెచ్‌సీలో వైద్యులు లేరు' అనే కథనానికి స్పం దించి విచారణకు వచ్చామన్నారు. సిబ్బందిని పిలిచి వైద్యం అందించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసుకున్నా రు. అనంతరం వైద్యాధికారి మన్సూర్‌వలితో మాట్లాడుతూ గ్రామాల్లో ఎంఎల్‌హెచ్‌పీలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే విచారణ జరిపి తమకు నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అందించే మందులను వృథా చేయకుండా పేదలకందేలా చూడాలన్నార. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.